శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 183 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 08 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## 'ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించారా?

# ఇప్పుడు గాలి బ్యాచ్‌లను ప్రజలపై వదిలారు'





- నల్గొండలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేలను లాక్కున్న వెనకడుగు వేయలేదని వ్యాఖ్య
- ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్రను పోషించారా.. అని ప్రశ్న

శాసనసభ / హైదరాబాద్ : జూన్ 2కు ఎంత ప్రాధాన్యత ఉందో.. 2023 డిసెంబరు 7కు అంతే ప్రాధాన్యత ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం పదవి త్యాగం చేసిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి అవసరం లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదని అన్నారు. నల్గొండ జిల్లాలోని మెడికల్ కాలేజీలో జరిగిన తొలి ఏడాది కాంగ్రెస్ పాలన– కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండ వ్యక్తేనని అన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుందని పేర్కొన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన చెందారు. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం జరిగిందన్నారు."నల్గొండకు కృష్ణా జలాలను తెచ్చి సస్యశ్యామలం చేస్తాం. వరి వేస్తే.. ఉరేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. మా హయాంలో వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చాం. మూడురోజుల్లోనే రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లిస్తున్నాం. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డు సృష్టించింది. గతంలో ఎమ్మెల్యేలను లాక్కొన్నా.. వెనుకడుగు వేయకుండా పోరాడాం. ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా?. గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదు. గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. ప్రజల్లో ఉండి ఎంపీగా గెలిచాను."

మిగతా »»4లో

## తెలంగాణలో ఆర్థిక సంక్షోభం

### రాబోతుందంటూ కేంద్రమంత్రి హెచ్చరిక



- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కిషన్ రెడ్డి మండిపాటు
- ప్రస్తుత పరిస్థితుల్లో హామీలను అమలు చేసే పరిస్థితి కూడా లేదన్న కేంద్రమంత్రి
- ఉద్యోగులకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని వ్యాఖ్య

శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో ఆర్థిక సంక్షోభం నెలకొనే ప్రమాదం పొంచి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది అవుతున్నా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. సరూర్ నగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బీజేపీ సభలో ఆయన మాట్లాడుతూ...

»»4లో

## ప్రజాపాలన విజయోత్సవాలు..

## కేసీఆర్‌కి ఆహ్వానం




- ప్రభుత్వం తరపున మర్యాద పూర్వకంగా ఆహ్వానించినట్లు వెల్లడి
- విగ్రహావిష్కరణకు వస్తారా? లేదా? ఆయన ఇష్టమని వ్యాఖ్య
- ఎల్లుండి సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మిగతా »»4లో

## తెలంగాణ తల్లా?

## కాంగ్రెస్ తల్లా?..

### రూపు మార్చడమా?రూపు మాపడమా?



- 'హస్తం'ముద్రతో ఏర్పాటుపై అనుమానాలెన్నో!
- బతుకమ్మ మీద కోపమెందుకు? »»4లో
- ముమ్మాటికీ కాంగ్రెస్ చెయ్యి గుర్తు తల్లే

## లగచర్లలో భూసేకరణ

## రద్దు అయ్యేదాకా పోరాటం చేస్తాం



శాసనసభ / హైదరాబాద్ : లగచర్ల భూసేకరణ బాధితులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తెలంగాణ భవన్‌లో కలిసి వివరించారు.కేటీఆర్ వారి యోగక్షేమాల ను అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారితో చెప్పారు.

మిగతా »»4లో

## ఐదేళ్లలో మహిళలకు

## రూ.లక్ష కోట్ల రుణాలు

- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తాం...
- ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు అందిస్తాం...



శాసనసభ / హైదరాబాద్ : మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వ ం కృషి చేస్తోందని...ఇందులో భాగంగానే ఏటా రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.

మిగతా »»4లో

### గాడి తప్పిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను

## గాడిలో పెడుతున్నాం..




శాసనసభ / హైదరాబాద్ : కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో భూమి కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది పూర్తి అయిందన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. మెగా టెక్స్‌టైల్ పార్క్ ఆవరణలో పెద్ద సంఖ్యలో మొక్కలు పెంచుతామన్నారు. తెలంగాణలో 80శాతం 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామన్నారు.

»»4లో

### ఇండియా కూటమి చీఫ్‌గా మమత..?

## విపక్షంలో భిన్న స్వరాలు



4లో

## ఏక్‌నాథ్ శిండే

## హోంశాఖ కావాలని అడిగారు

ఢిల్లీ / శాసనసభ : మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే.డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిందే,అజిత్ పవార్‌లకు హోదా కల్పించారు. కాగా మహాయుతిలో మంత్రిత్వశాఖల కేటాయి ంపులపై ఇంకా ఎటువంటి నిర్ణయం



మిగతా »»4లో

తీసుకోలేదు. ఈనేపథ్యంలో శిందేకు సన్నిహితుడిగా పేరున్న ఎన్సీపీ ఎమ్మెల్యే భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఢిల్లీలో వరుస నేరాలపై కేజ్రీవాల్ విమర్శలు

ఢిల్లీ / శాసనసభ : దేశ రాజధానిలో జరుగుతున్న వరుస హత్యలపై ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు.ఢిల్లీలో ఒకే రోజు మూడు వేర్వేరు ప్రాంతా ల్లో చోటుచేసుకున్న హత్య ఘటనల గురించి మాట్లా డుతూ ఢిల్లీని గ్యాంగ్‌స్టర్లు నియంత్రిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ శాంతి భద్రతలు దెబ్బతింటు న్నా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో వరుస హత్యలు జరుగుతుంటే అమిత్ షా మాత్రం ఎన్నికల బిజీలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. దేశరాజధాని లో శాంతి భద్రతల పూర్తి బాధ్యత ఆయనదేనని




అన్నారు. ఘటనలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ నేరస్థులు ఇంత నిర్భయంగా ఎలా హత్యలకు పాల్పడుతున్నారని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

మిగతా »»4లో

## పేదలకు కొండంత అండగా సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే రంగారెడ్డి

### లబ్ధిదారునికి 2.50 లక్షలు చెక్కు అందజేత



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 07) :** మండల పరిధిలోని న కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాములు అనారోగ్యంగా బాధపడుతున్న సమయంలో ఆసుపత్రి ఖర్చుల కొరకు మాజీ ఎంపిటిసి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం సహకారంతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా 2.50 లక్షలు ఎల్ఓసి చెక్కు లబ్ధిదారునికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ అండ్ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బన్నీ జంగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముంత గణేష్, గడ్డం కుమార్, గడ్డం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకోవాలి

### గ్రామ సెక్రెటరీ, మండల స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు

### లబ్ధిదారులకు 5 లక్షలు ఆర్థిక సాయం



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 07) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు పథకాన్ని ప్రారంభించడం తెలిసిందే. శనివారం యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 7 తేదీ నుండి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇంద్రమ్మ ఇండ్లు ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారు మొబైల్ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల డాక్యుమెంట్, ఆధార్ కార్డు, ఇంటి నెంబర్, రేషన్ కార్డు, ఆస్తుల వివరాలు ఆన్లైన్లో ఎంట్రీ చేసి, మీ యొక్క గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రెటరీ తో సలహా తీసుకొని దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలో ఇంద్రమ్మ కమిటీలు ఏర్పాటు చేయనట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళా పేరుమీదనే ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలందరూ సద్వియం చేసుకోవాలని కోరారు.


## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు ఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పగిళ్ల లచ్చయ్య తండ్రి క్రీ.శే బుచ్చయ్య వయసు 60. వృత్తి కూలి సొంత ఊరు నాంపల్లి. అనే వ్యక్తి కుమార్ అనే ఫ్రెండ్ తో ఇద్దరు కలిసి కుమార్ బండి మీద పనిమీద మంగళపల్లి చౌరస్తా వచ్చి పని ముగించుకుని మరల తిరిగి వెళుతుండగా శనివారం ఒంటిగంట సమయంలో మంగళపల్లి చర్చి దగ్గర బైక్ అదుపుతప్పి కుమార్ డివైడర్ కు ఢీకొట్టడంతో వెనకనే కూర్చున్న లక్ష్మయ్య డివైడర్ కు తల తగలడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. అజాగ్రత్తగా వాహనం నడిపి వ్యక్తి మరణానికి కారణమైన కుమార్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ,ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## ప్రభుత్వ నవోదయ విద్యాలయం ఏర్పాటు హర్షనీయం

### - బీజేవైఎమ్ జహీరాబాద్ జిల్లా నాయకులు నరేష్ పాటిల్.



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** మెదక్ ఉమ్మడిజిల్లాల సంగారెడ్డికి నవోదయ పాఠశాల మంజూరైన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు, జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డికి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు అభినందనలు తెలియజేసిన బీజేవైఎమ్ నాయకులు నరేష్ పాటిల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలను తీసుకువచ్చిందని అందులో మన సంగారెడ్డి జిల్లాకు కేటాయించడం చాలా ఆనందంగా ఉందని, అందుకే వారికీ ప్రతేక ధన్యవాదములు. తెలిపారు.

## నాగమణి హత్య ముమ్మాటికి కుల దురంకారమే

### కుల మతాంతర వివాహాలకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలి

### జై భీమ్ యూత్ అధ్యక్షులు మరాఠీ వివేక్

### ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులు



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 07) :** కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురంకారమే అని జై భీమ్ యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో నంది వనపర్తి లో జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులాంతర వివాహాలకు ప్రత్యేకమైన చట్టాలు రూపొందించాలన్నారు. ఆమె హత్యను యూత్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. కేవలం మాల కులస్తుడిని పెళ్లి చేసుకున్నందుకు కారణంగానే ఈ హత్య చేయడం బాధాకరం, కొన్ని కుల సంఘాలు ఆస్తి తగాదా కోసం హత్య జరిగిందని చిత్రీకరించే ప్రయత్నం చేయడం వారు ఖండించారు. బాధితుడు శ్రీకాంత్ కు చట్టపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. శ్రీకాంత్ కి ప్రాణహాని ఉందని, ఆయనకు పోలీసులు భద్రత కల్పించాలని కోరారు. నిందితుడు పరమేష్ కు జీవిత ఖైదీగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలగ మల్ల నరేందర్, ప్రశాంత్, మరాటి నరసింహ, పెరుమండ్ల స్వామి, బుగ్గ రాములు, భూపతి భరత్, సువర్ణ, బుగ్గమ్మ, ఉమాదేవి, లక్ష్మమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేడు జెడ్ పి హెచ్ ఎస్ లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ సూర్య నాయక్, సలహాదారులు గంగాధర్, వెంకటేష్ చౌహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తికి అనుగుణంగా విద్య లో రాణించాలని, పేద విద్యార్థులకు తమ అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఉన్నతమైన కోర్సుల్లో సీట్లు సాధించిన వారికి ఆర్థిక సహాయంతో పాటు అన్ని రకాలుగా అండదండలుగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ విద్య అనేది ఆయుధమని అలాంటి ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ జీవితాలను మార్చుకోవచ్చని విద్యార్థులకు తెలియజేశారు.అసోసియేషన్ కు కృతజ్ఞత లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హరిజనవాడ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అరుణశ్రీ , వెంకట్, రాజేందర్, బాలశౌరి , శ్రీలత , షంషాద్ బేగం , సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దగాకోరు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** చింతపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు అరెస్ట్ అయిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలను అరెస్టులు,ఆక్రమ నిర్బంధాలు చేస్తే తప్ప రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యటించే పరిస్థితి లేదన్నారు. మారింది పాలకులు మాత్రమే పాలన కాదు అప్పుడు కేసీఆర్ చేస్తున్న తప్పే ఇప్పుడు రేవంత్ రెడ్డి చేస్తున్నాడు దోపిడిలో దొందు దొందే నల్గొండ జిల్లాలో బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండలోని బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయించడం సిగ్గుచేటు అన్నారు. నల్గొండ జిల్లా ప్రజలకు ఏమి ఉద్ధరిచావని నల్గొండకు వస్తున్నావు నల్గొండ రైతులకు 15000 వేల రూపాయలు భరోసా ఇస్తాను అని మోసం, ప్రతి ఆడిబిడ్డకు నెలకు 2500 ఇస్తానని మోసం, వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ చేయూతనిస్తానని ఆ ఊసే లేదు నల్గొండ జిల్లా యువతకు 5 లక్షలు విద్యా భరోసా కార్డు ఉత్తమాటేనా ఇవన్నీ మీరు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, మీ గ్యరేంటీలు వాటిపై దృష్టి సారించి తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి బహిరంగ సభలు నిర్వహించి గప్పాలు కొట్టుకోవడం కాదు భవిష్యత్తులో కేసీఆర్ కు పట్టినగతి నీకుపట్టబోతుంది ఖబర్దార్ రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి నల్ల సైదులు, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్, నాళ్ళ శివకుమార్,కె. రాము,బి. బిక్షం తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా రాకేష్ నియామకం

### ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన రాకేష్



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 07):.** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు పూజారి రాకేష్ కుమార్ నియమితులయ్యారు. శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో , రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను ముందుకు తీసుకపోవాలని అన్నారు. నామీద నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, బాసాని బుచ్చిరెడ్డి, లిక్కి వెంకటరెడ్డి, శ్యాంసుందర్, కాశమల్ల యాదయ్య, బుర్కి అశోక్, గొట్ట మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో మత్తు..యువత చిత్తు

### గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సిఐ కృష్ణంరాజు

### నానక్ నగర్ లో అవగాహన సదస్సు



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 07) :** విద్యార్థులు, యువకులు జుత్తు వయసులో విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గ్రీన్ ఫార్మసిటీ సీఐ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో నానక్ నగర్ లో గంజాయి, సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటు విషయంలో నేరాలను అదుపు చేయొచ్చు అన్నారు. దొంగతనాలు జరగకుండా, రోడ్డు ప్రమాదాలు, ఇలాంటి ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి , డ్రగ్స్ వల్ల యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచన చేశారు. చెడు వ్యసనాల వల్ల స్వల్ప కాలిక, జ్ఞాపకశక్తి బలహీనపడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి రుణమాఫీ చేయకుంటే ప్రభుత్వానికి రైతులు ఓటుతో బుద్ధిచెబుతారు

### ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్టు చరిత్రలో లేదు.



**చండూర్ డిసెంబర్ 7 (శాసనసభ న్యూస్) :** కొండాపురం గ్రామలో సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో రైతుల రోడ్డు మీద బైటాయించి ,ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ హామీ నీ పూర్తి స్థాయిలో అములు చేయలేదు అని ,ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఇప్పుడు రుణమాఫీ చేయని ప్రభుత్వం ఇప్పుడు ప్రజా పాలన విజయోత్సవాలని జరుపుకుంటుదన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం నిలబడినట్టు చరిత్రలో లేదు అని రైతులు వ్యాఖ్యానించారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఇరిగి రామలింగయ్య ,గుణగంటి లింగయ్య, గడ్డం లింగయ్య, ఇరిగి అంజమ్మ,కొత్తపల్లి సావిత్రి,వెంకటమ్మ,సాయి, ప్రజలు,మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.


## కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరం

### - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** చింతపల్లి మండలం ప్రశాంత పురి తండ గ్రామానికి చెందిన కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బీల్య నాయక్ లు అన్నారు.శనివారం ప్రశాంతపరి తండా లో బిచ్య నాయక్ పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కేతావత్ జగన్ నాయక్,తదితరులు ఉన్నారు.

## రెండవ రోజు కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షలు



**చండూర్ డిసెంబర్ 7 (శాసనసభ న్యూస్) :** సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రెండవ రోజు నిరసన దీక్షకు చండూరు పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు ఏడ్ల బిక్షం , ప్రధాన కార్యదర్శి మాదగోని వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, రాష్ట్ర భాధ్యులు పి.యాదయ్య, జిల్లా బాధ్యులు, ఎమ్.నర్సింహా రావు, టిపియుపిఎస్ సంఘ మండల అధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి.బాలస్వామి, బావండ్ల వీరేశం హాజరై మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఎమ్మార్సీ సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ లో నూతన బూతు కమిటీలు ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ



**చండూర్ డిసెంబర్ 7 (శాసనసభ న్యూస్) :** శనివారం రోజు చండూరు మున్సిపాలిటీ లో భారతీయ జనతా పార్టీ నూతన బూత్ కమిటీలు ఎన్నుకోబడినవి ,మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం రావడం జరిగింది. బూతు నూతన కమిటీ ఎన్నికలో 212 బూతు అధ్యక్షుడు గా సామ వెంకట్ రెడ్డి, 214 బూతు అధ్యక్షుడు గా బోడ ఆంజనేయులు, 218 బూతు అధ్యక్షుడు గా తోకల రవీందర్, 221 బూతు అధ్యక్షుడు గా బోయపల్లి కిరణ్ నూతనంగా బూతు అధ్యక్షులు గా ఎన్నుకోపడ్డారు. ఈ యొక్క బూతు లలో బూతు అధ్యక్షులతో పాటు బూతు పూర్తి కమిటీ సభ్యుల నియమకం జరిగింది. ఈ కార్యక్రమం లో యువ మోర్చా అధ్యక్షులు దొటీ శివ, మున్సిపల్ అధికార ప్రతినిధి పులకరం నాగరాజు, పార్టీ కార్యదర్శి పల్లెగొని చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె

**-తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.**
**-సమాన పనికి సమాన వేతనం అందించాలి.**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, రెగ్యులర్ చేసి పనికి తగిన వేతనం అందించాలని చింతపల్లి మండల విద్యా వనరుల కేంద్రం ముందు రెండవ రోజు ఏర్పాటుచేసిన సమ్మెలో ఉద్యోగులు పాల్గొన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర ఉద్యోగులు నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు పలువురు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ చేసేంతవరకు ఎం టిఎస్ అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు 12నెలల జీతాలు అందించి, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఓ షఫీవుద్దీన్, ఎం ఐ ఎస్ నరేష్,సి అర్ పి లు కె.సైదులు లక్ష్మి, పి టి ఐ లు లలిత, రుద్రమదేవి,ఐఆర్పీలు వరదాచార్యులు, నరసింహ్మారావు, మెసెంజర్ మహేష్, సమగ్ర శిక్ష ఉద్యోగులు మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు సమ్మెకు మద్దతు తెలిపారు.

## మృతుడు నరేష్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం - కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ.



**కొండమల్లేపల్లి, శాసనసభ న్యూస్ డిసెంబర్ 7 :** కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన జిట్టెనమోని సురేష్ కింద పడడంతో ఆకాల మృతి చెందాడు. మృతుడిది చాలా బీద కుటుంబమని తెలుసుకున్న కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు శనివారం సురేష్ ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. సొసైటీ నిర్వాహకులు కూన భానుచందర్, సభ్యుల సూచన మేరకు సురేష్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు .ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ వంతుగా చిన్న సహాయం చేసేందుకు ముందు ఉంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ప్రెస్ క్లబ్ )ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, హెల్త్ ఫార్మసీ నిర్వాహకులు మల్లికంటి ఆంజనేయులు, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,దాసరి మల్లయ్య, దోమల కనకయ్య , నక్కెర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మరో కేసు



**శాసనసభ /హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మరో కేసు నమోదైంది. కొండాపూర్‌లో పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఆయన్ను అరెస్ట్ చేయడానికి వెళ్లినప్పుడు తవని అరెస్ట్ చేస్తే సూసైడ్ చేసుకుంటానని బెదిరించారని మాసాబ్ ట్యాంక్ ఎస్ఐ గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తన విధులకు సహకరించకపోగా ఆటంకం కలిగించారని ఎస్ఐ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీంతో గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి - సిపిఎం



**చండూర్ డిసెంబర్ 7 (శాసనసభ న్యూస్) :** కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని,కానీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించి, రకరకాలకారణాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ అందరికీ మాఫీ చేయాలని, మాఫీ చేసి ఎంతైతే మాఫీ అయిందో తిరిగి అంతా పంట రుణం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాని కోరారు. రుణమాఫీకి రేషన్ కార్డుతో నిమిత్తం లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన అన్నారు. గృహలక్ష్మీ పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ నేటికీ అమలు కాలేదని, వ్యవసాయ కార్మికులకు నెలకు 1000 వేలు రూపాయల చొప్పున సంవత్సరానికి 12000 వేలు ఇస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని రకాల పింఛన్లు ఇచ్చిన మాట ప్రకారం పెంచి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అన్ని పంటలకు మద్దతు ధరలను పెంచి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన అన్నారు. రైతు భరోసాను అమలు చేయాలని, అన్ని పంటలకు బోనస్ ప్రకటించాలన్నారు. డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ, అడవి శాఖ అనుమతులు ఇవ్వాలని, ప్రాజెక్టుల కు అవసరమయ్యే నిధులనుకేటాయించి, దీని పరిధిలో ఉన్న సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, కిష్టారాంపల్లి చర్లగూడెం రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సిపిఎం చండూరు మండల కమిటీ సభ్యులు ఎం.వెంకన్న, చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.


## ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్ లోని లా కళాశాల విద్యార్థిని లుక్కా హిమజ "ఒక దేశం ఒక ఎన్నిక" అంశంపై ఆర్గ్యుమెంటేటివ్ రచన పోటీలో జాతీయ స్థాయిలో రెండవ బహుమతి సాధించారు




**హైదరాబాదు డిసెంబర్ 7 (శాసనసభ న్యూస్) :** హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంపస్ లోని లా కళాశాల విద్యార్థిని లుక్కా హిమజ, "భారతదేశంలో సమకాలిక ఎన్నికలు: ఒక దేశం, ఒక ఎన్నిక" అనే అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆర్గ్యుమెంటేటివ్ రచన పోటీలో అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో రెండవ బహుమతిని గెలుచుకుంది. ఈ పోటీని భారత సామాజిక శాస్త్ర పరిశోధన మండలి (ఐసిఎస్ఎస్ఆర్), న్యూఢిల్లీ నిర్వహించింది.ఈ బహుమతిని న్యూఢిల్లీ లోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో 05.12.2024న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రముఖ అధ్యాపకులు మరియు నిపుణులు పాల్గొని యువ పతాకరత్నాలను ప్రోత్సహించారు."ఒక దేశం, ఒక ఎన్నిక" పై లుక్కా హిమజ వెలువరించిన అభిప్రాయం స్పష్టముగాను, సమగ్రముగాను ఉండటంతో ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ వ్యాసంలో సమకాలిక ఎన్నికలపై ఉన్న అనుకూలత మరియు వ్యతిరేకతలను సమన్వయంగా చర్చించి, భారతదేశంలోని రాజకీయ వ్యవస్థపై దీని ప్రభావం ఎలా ఉండబోతుందో చేశారు.ఈ ఈ సందర్భంగా లుక్కా హిమజ మాట్లాడుతూ, "ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని అధ్యాపక బృందానికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ గుర్తింపు నాకు మరింత ప్రేరణనిస్తుంది. రాబోయే కాలంలో భారతదేశం యొక్క రాజకీయ, సామాజిక అంశాలపై నా పరిశోధన కొనసాగించాలని అనుకొంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ రచన పోటీ ద్వారా, యువతలకు సమకాలిక భారత రాజకీయ సమస్యలపై చర్చించే అవకాశం అందించడమే కాకుండా, "ఒక దేశం ఒక ఎన్నిక" అంశంపై విస్తృతమైన చర్చకు కూడా భారత సామాజిక శాస్త్ర పరిశోధన మండలి తెర తీసింది.ఈ కార్యక్రమం ముగింపులో, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఈ విజేతలు పాలుపంచుకోవాలని కోరారు.హిమజ సాధించిన ఈ విజయం ఉస్మానియా విశ్వవిద్యాలయ సిగలో మరొక కలికి తురాయిని చేర్చింది.

## నల్లగొండ ప్రజా విజయోత్సవ సభకు బయలుదేరిన చింతపల్లి నాయకులు







**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 7 :** ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా 7వ తేదీ శనివారం నాడు మధ్యాహ్నం 3గంటలకు నల్లగొండ ఎన్జీ కాలేజీ మైదానంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న సందర్భంగా .ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి నల్లగొండ జిల్లాకు వస్తున్న రేవంత్ రెడ్డి , ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వానికి దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ,అనుబంధ సంఘాల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అంజనేయకుల నాగభూషణం, కొండూరు భవాని పవన్ కుమార్, కాయితి జితేందర్ రెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మాస భాస్కర్, బెదరకోట భాస్కర్, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఎరుకల వెంకటయ్య గౌడ్, వెంకట నరసింహ్మ రెడ్డి, కొండల్ యాదవ్, రత్నాల వేణు, పలువురు నాయకులు మండలంలోని పలు గ్రామాల నుండి తరలి వెళ్లారు.

## శ్రీ పబ్బతి అంజనేయ దేవస్థానం ప్రథమ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం



**శాసనసభ న్యూస్ గుడిపల్లి మండలం డిసెంబర్ 7 :** శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చిల్కమర్రి గ్రామం గుడిపల్లి మండలం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి మహా యజ్ఞం పడిపూజలు దేవునికి అభిషేకాలు చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా శ్రీ మద్దిమడుగు అంజనేయ స్వామి అధిష్టాన పీఠం జయరాం గురుస్వామి గారుశ్రీ మహేశ్వరం శివయ్య చారి గురుస్వామి,శ్రీ రాయపోలు మురళిశర్మ గురుస్వామి స్వాములందరు కలిసి ఆంజనేయ స్వామికి అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి జాల నరసింహారెడ్డి తిలక్ రెడ్డి వారు మాట్లాడుతూ ఆ హనుమాన్ దీవెనలు అందరి పైన ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నాడు ఇట్టి కార్యక్రమానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేయడం జరిగింది. గ్రామంలో ఎంతోమంది ప్రజలు భక్తులు దాతలుగా ముందుకొచ్చి ఆ దేవుని ఆశీస్సులు పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అనేక గ్రామాల నుంచి పాల్గొనడం జరిగింది.

## బిజెపి పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్ట్



**చండూర్ డిసెంబర్ 7 శాసనసభ న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా అక్రమంగా ముందస్తు బిజెపి నాయకులను అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులు ఎన్ని రోజులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఒక్కటి హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదు. ఏదో మాయ గారిడిగా వచ్చి ఇది చేస్తాం అది చేస్తాం అని చెబుతూ ప్రజలను మబ్బు పట్టిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఎన్నిసార్లు అక్రమ అరెస్టులు చేసినా మేము భయపడం అయిన మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మమ్మల్ని మమ్మల్ని ఏం చేయలేదు. కాబట్టి మీరు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, యువమోర్చా జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, బొల్లురి కృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, పోలే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పరివాహకంలో మట్టిపోసిన నిర్మాణ సంస్థలపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మణికొండ, మంచిరేవులలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యటించారు.మణికొండ అల్కాపురి టౌన్‌షిప్‌లో నిర్మించిన మార్నింగ్ రాగా గేటెడ్ కమ్యూనిటీని ఆయన సందర్శించారు.రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వినియోగించడంపై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్‌తో పాటు నివాసితులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను విచారించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్న ప్రకారమే నిర్మాణాన్ని ఉంచాలని, ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.గ్రౌండ్ ఫ్లోర్‌ను కమర్షియల్‌గా మార్చితే నిర్మాణ సామర్థ్యం సరిపోదని హైడ్రా కమిషనర్ సూచించారు. అనుమతుల మేరకే భవన వినియోగం ఉండాలని నిర్వహణ దారులకు సూచించారు. అనూహర్ హోమ్స్ అనుమతుల పత్రాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంచిరేవుల దగ్గర మూసీని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.మూసీ పరివాహకంలో మట్టిపోసిన నిర్మాణ సంస్థలపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో వేసిన మట్టిని వెంటనే తొలగించాలని ఆదిత్య, ఎన్‌సీసీ, రాజ్ పుష్ప నిర్మాణ సంస్థలను ఆదేశించారు. రంగనాథ్ ఆదేశాలతో మట్టిని తొలగించేందుకు ఆయా నిర్మాణ సంస్థలు అంగీకరించారు.

## మంత్రిగా ఏడాది పూర్తి..తుమ్మలకు సన్మానం



**శాసనసభ /హైదరాబాద్ :** మంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, నగర మేయర్ నీరజ శాలువాతో సన్మానించారు.ఈ ఏడాది కాలంలో ఖమ్మం నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి పనులను మంత్రి చేపట్టినట్లు పువ్వాళ్ళ తెలిపారు. అలాగే రైతులకు రుణమాఫీ చేయడంలో మంత్రి తుమ్మల ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.

# కోడెలను విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదన్న మంత్రి



శాసనసభ / హైదరాబాద్ : వేములవాడ దేవస్థానంలో కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని, ఈ వార్తలను ఖండిస్తున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో వేములవాడ దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో వాటిలో కొన్ని మరణించినట్లు చెప్పారు.ఈ నేపథ్యంలోనే మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణకు విధివిధానాలను రూపొందించేందుకు మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్‌గా, పలువురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలను రూపొందించిందన్నారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేసినట్లు చెప్పారు.ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, సంబంధిత మండల వ్యవసాయాధికారి జారీ చేసిన ధృవీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున ఇస్తున్నామన్నారు.తాము అధికారంలోకి వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సీసీ ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. తమ ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణ చేపడుతోందన్నారు. కోడెలను అక్రమంగా విక్రయించారంటూ వచ్చిన వార్తలు వట్టివే అన్నారు.సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని అధికారులకు సూచిస్తానని తెలిపారు.కోడెల పంపిణీకి వచ్చిన దరఖాస్తులను కూడా అలాగే పంపించామన్నారు. మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను ఇచ్చినట్లు చెప్పారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదన్నారు. దేవస్థానంలోని ప్రతి కోడెకు ట్యాగ్ ఉంటుందని, అలాంటి కోడెలు బయట ఎక్కడా దొరకలేదన్నారు. దీనిపై దేవస్థానం కూడా స్పష్టతనిచ్చిందన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.. కేంద్రమంత్రికి ఆహ్వానం



శాసనసభ / హైదరాబాద్ : రాజ్ భవన్ దిల్ కుశా గెస్ట్ హౌస్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.దీనికి సంభందించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే 9వ తేదిన జరిగే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు రావాలని ఆహ్వానించారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# 'ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించారా?

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారని నిరూపిస్తే దిల్లీలో క్షమాపణలు చెబుతానంటూ సవాల్ విసిరారు.రాష్ట్ర ప్రభుత్వంపై జేపీ నడ్డా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరిపోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త నల్గొండ జిల్లాలోనే రూ.2,400 కోట్లు రుణమాఫీ జరిగిందని వివరించారు. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. రూ.500కే సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంచింది తమ ప్రజా ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఆత్మగౌరవంతో బతికేందుకు పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారని హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబం చేసిన అప్పులకు రూ.65 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని వెల్లడించారు.సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు : సంక్రాంతి తర్వాత రైతుభరోసా నిధులు వేస్తాం. సన్నాలను పండిస్తే రూ.500 బోనస్ ఇస్తాం. రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తాం. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ రైతులు పండించే సన్నాలనే రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తాం. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సన్నాలనే భోజనానికి వినియోగిస్తాం. రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ కొట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.50 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ : 50 వేల ఎకరాల్లో కొత్త సిటీ నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎయిర్‌పోర్టు కూత వేటు దూరంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తామన్నారు.

# ఏక్‌నాథ్ శిందే హోంశాఖ కావాలని అడిగారు

మహారాష్ట్రలో కొత్తగా ఏర్పాటైన మహాయుతి ప్రభుత్వంలో తనకు హోంశాఖను అప్పగించాలని మాజీ సీఎం ఏక్‌నాథ్ శిందే డిమాండ్ చేశారని శివసేన ఎమ్మెల్యే భరత్ గోగవాలే పేర్కొన్నారు.ఏక్‌నాథ్ శిందే సీఎంగా ఉన్న సమయంలో ప్రస్తుత సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు హోంశాఖ అప్పగించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు ముందే డిసెంబరు 11–16 మధ్య కేబినెట్ విస్తరణ ఉంటుందని వెల్లడించారు. నాగ్‌పూర్‌లో డిసెంబర్ 16న శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి.గత మహాయుతి ప్రభుత్వంలో శివసేనకు ఉన్న శాఖలను మార్చేందుకు కూటమిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని మరో శివసేన ఎమ్మెల్యే ఆరోపించారు. కాగా శిందే నేతృత్వంలోని మునుపటి ప్రభుత్వంలో మాదిరిగానే ఎన్సీపీ తమ దగ్గరున్న ఆర్థికశాఖను, భాజపా హోంశాఖను నిలబెట్టుకునే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. శివసేనకు పట్టణాభివృద్ధి, రెవెన్యూ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం.288 శాసనసభ స్థానాలు ఉన్న మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఏకంగా 230 స్థానాలతో భారీ మెజార్టీ దక్కించుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పాటుపై కూటమిలో ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై భాజపా, శివసేన, ఎన్సీపీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించని ఏక్‌నాథ్ శిందే, హోంశాఖ కేటాయించాలని పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు, సీఎంగా భాజపా నేతే ఉంటారని ముందునుంచీ ప్రచారం జరిగినా ఫడణవీస్ స్థానంలో ఇంకెవరినైనా తీసుకుంటారా? అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ, పార్టీ అధిష్ఠానం మాత్రం ఆయన వైపే మొగ్గు చూపింది. దీంతో ముఖ్యమంత్రిగా మూడోసారి ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై డీకే అరుణ తీవ్రవ్యాఖ్యలు...



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత, మహబూబ్ నగర్ లోక్ సభ సభ్యురాలు డీకే అరుణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి లక్కీ లాటరీ సీఎం అని ఎద్దేవా చేశారు.సీఎం కనీసంఆపదవికైనా గౌరవం తెచ్చేలా ప్రవర్తించాలన్నారు.ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశమిచ్చారని, కానీ ఈ మార్పు చూసిన తర్వాత ఎందుకు అధికారం ఇచ్చామా? అని ప్రజలు బాధపడుతున్నారని మండిపడ్డారు. గతంలో ఓ ముఖ్యమంత్రి నోటికొచ్చినట్టు మాట్లాడినం దుకే ప్రజలు గద్దె దింపారన్నారు.తాను తిట్టకుంటే కేసీఆర్ కంటే తక్కువ అయిపోతానని... ముఖ్యమంత్రిని అనిపించుకోనని భావించి రేవంత్ అంతకంటే ఎక్కువగా తిడుతున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఎక్కడ చూసినా ఆయన ప్రధాని మోదీని, కేంద్రాన్ని, కేంద్రమంత్రులు టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది సంబరాలు చేసుకుంటోందని,కానీ ఏం చేశారని ఈ విజయోత్సవాలని ప్రశ్నించారు.నిరుద్యోగులకు భృతి... మహిళలకు రూ.2,500... ఆడపిల్లలకు స్కూటీ... ఇలా ఏ వాగ్దానం అమలు చేశారో చెప్పాలన్నారు. హామీలు ఎందుకు అమలు చేయడం లేదని తాను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నేతలు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు.

# రసమయి నోట రేవంత్ రెడ్డి పాట..బీటు మామూలుగా లేదుగా..!



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. నేటికి (డిసెంబర్ 07) సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా.. అధికారపక్షం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవాల పేరుతో ఘనంగా సంబురాలు నిర్వహిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి కూడా కాళ్లకు చక్రాలు కట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ.. భారీ బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. ఏడాదిలో తమ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పటంతో పాటు గత పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు.. ప్రతిపక్ష పార్టీలైన.. బీఆర్ఎస్, బీజేపీ కూడా రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై తమదైన శైలిలో విరుచుకుపడుతున్నాయి."6 గ్యారెంటీలు.. 66 మోసాలు" పేరుతో హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ పెట్టి.. రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై కమలనాథులు విరుచుకుపడ్డారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మాత్రం ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూ.. తమదైన శైలిలో విమర్శిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన స్టైల్‌లో, తనకు వెన్నతో పెట్టిన విద్య అయిన పాట రూపంలోనే రేవంత్ రెడ్డి సర్కారును ఎండగట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా.. ఆ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సెటైరికల్‌గా రూపొందించిన పాటను తెలంగాణ భవన్‌లో రసమయి బాలకిషన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రసమయి బాలకిషన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.4 నిమిషాల 28 సెకన్ల నిడివితో రూపొందించిన ఈ పాటలో.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ఎండగడుతూ సెటైరికల్‌గా విమర్శించారు రసమయి. డిసెంబర్ 09, 2023 తేదీన తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాడుతోందని.. అదే రోజు ఆరు గ్యారెంటీలకు సంబంధించిన ఫైలు మీదే మొదటి సంతకం పెడతానని చెప్పిన మాటతోనే పాటను మొదలుపెట్టిన రసమయి.. "బుడమకాయ బుడ్డోని ఓరి దేవుడో.. మాటలాకు మోసపోయి ఓరి దేవుడా.. ఓట్లేసి గెలిపిస్తే ఓరి దేవుడా.. పాణగండమయిపాయే ఓరి దేవుడా.." అంటూ సెటైరికల్‌గా పాటను ఆలపించారు.

## తెలంగాణ తల్లా? కాంగ్రెస్ తల్లా?.. రూపు మార్చడమా? రూపు మాపడమా?

తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తొలగించి కాంగ్రెస్ చెయ్యి గుర్తును ప్రచారం చేసే తల్లిలా, కాంగ్రెస్ ప్రచారాస్త్రం అభయహస్తంలా ఉండేలా రూపుమార్చారని భగ్గుమంటున్నారు. చెయ్యి గుర్తుకోసం పెట్టిన తల్లి ప్రతిమ అని, పాలనలో కాంగ్రెస్ ముద్ర కోసం కక్కుర్తి పడ్డట్టే అనిపిస్తుందని ప్రజలు విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. తెలంగాణ చరిత్ర, ఉద్యమ చరిత్ర తెలియనివాళ్లు, అసలు ఆనాడు ఉద్యమంలో భాగం కానివాళ్లు మాత్రమే ఇంతటి దారుణానికి పూనుకుంటారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పుట్టుడు చరిత్ర తెలియనోడే పెట్టుడు చరిత్రను రాయాలని భావిస్తారనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి.

**ముమ్మాటికీ కాంగ్రెస్ చెయ్యి గుర్తు తల్లే**

తెలంగాణ తల్లి కొత్త విగ్ర హం కాంగ్రెస్ చెయ్యి గుర్తు తల్లి అంటరు. కానీ తెలంగాణ తల్లి అనరు. తెలంగాణ మీద, కేసీఆర్ మీద ద్వేషభావాన్ని పెంచుకొని చంద్రబాబు చెప్పినట్టల్లా ఆడే నాయకుడి తీరుగా తెలంగాణలో పాలన సాగుతున్నది. విగ్రహ మార్పుతో ఇది తుగ్లక్ పాలనే అని మరోసారి రుజువైంది. మార్పు అంటే ప్రజల బతుకులు మారుతయని అనుకున్నరు. కానీ, విగ్రహాలు, చిహ్నాలను మార్చే కథ తెచ్చిండు. మన బతుకు చిత్రం ఆవిష్కరించేలా కేసీఆర్ తెలంగాణ తల్లిని తీసుకొచ్చారు. చరిత్ర తెలియనివాడు, పాలకుడు అయితే ఇట్లే ఉంటది.రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే

**ఉద్యమ చిహ్నాలపై రేవంత్ దాడి : దాసోజు**

తెలంగాణ ఉద్యమ చిహ్నాలపై సీఎం రేవంత్‌రెడ్డి దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. మనదేశంపై విదేశీయులు దండయాత్రలు చేసి, దేవతా విగ్రహాలను విధ్వంసం చేసినట్టుగా రేవంత్‌రెడ్డి అదే పంథాలో తెలంగాణ చరిత్రను చెరిపేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి ఈ ప్రాంత అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. 'కాకతీయ కళాతోరణంపై కులవివక్ష చూపిస్తున్నారని, చార్మినార్ ఆనవాళ్లను చెరిపేయాలనే కుట్రలు చేస్తున్నారని శుక్రవారం ఎక్స్ వేదికగా దాసోజు విమర్శించారు.

**బతుకమ్మ మీద కోపమెందుకు?**

కిరీటం, నగలు లేని శ్రామిక స్త్రీ మూర్తిని పెడతారకున్నాం. నగలు ఉంచారు, భూస్వామ్య కుటుంబ స్త్రీగానే పెట్టారు. చేతిలోని బతుకమ్మను తీసేశారు. చెయ్యి గుర్తు తోచేలా అభయహస్తం పెట్టించారు. బతుకమ్మ ఉండకూడదని, దేవతలా కాదు, ధనిక భూస్వామ్య పడతిలా ఉండాలని నిర్ణయించారని విగ్రహ రూపమే చెప్తున్నది. బతుకమ్మ మీద ఎందుకో కోపం, ఇంత అభ్యంతరం.

## ఇండియా కూటమి చీఫ్‌గా మమత..?విపక్షంలో భిన్న స్వరాలు

కేంద్రంలోని ఎన్డీయే కూటమి ఓటమే లక్ష్యంగా ఏర్పడిన 'ఇండియా'కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. అవకాశం వస్తే ప్రతిపక్ష కూటమికి తాను సమర్థంగా నేతృత్వం వహిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించడంపై విపక్షంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.దీదీకి ఆ బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మరోవైపు.. ఆమెకు సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) నేతలు మద్దతు తెలుపుతున్నారు. దీంతో కూటమిలో గందరగోళ వాతావరణం నెలకొంది."సీఎం మమతకు కూటమి బాధ్యతలు అప్పగించేందుకు మేం పూర్తి మద్దతు తెలుపుతున్నాం. ఎందుకంటే.. ఆమె నేతృత్వంలోని టీఎంసీ పశ్చిమబెంగాల్‌లో భాజపాకు గట్టి పోటీ ఇస్తోంది. ఆ పార్టీని నిలువరించడంలో సమర్థంగా పని చేస్తోంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై నేతలంతా సమగ్ర చర్చలు జరపాలి. ఆమెకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం" అంటూ సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ప్రతినిధి ఉదయ్‌వీర్ సింగ్ పేర్కొన్నారు.

**ఓటమికి కాంగ్రెస్సే కారణం..**"హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి విజయం సాధించకపోవడానికి కారణం కాంగ్రెస్సే. ఆ రాష్ట్రాల్లో ఆశించిన ఫలితాలు రాలేదు. ఆ తప్పిదాలకు బాధ్యత కూడా వారిదే" అని హస్తం పార్టీపై విరుచుకుపడ్డారు. మరోవైపు.. ఆర్జేడీ స్పందిస్తూ ఇండియా కూటమికి బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ సరైన రూపశిల్పి అవుతారని పేర్కొంది.**అదే పాటిస్తాం..**"కాంగ్రెస్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి భాగస్వాములకు చోటు కల్పించలేదు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ పార్టీ మిత్ర పక్షాల మాట విని ఉంటే ఫలితాలు భిన్నంగా ఉండేవి" అని సీపీఐ జనరల్ సెక్రటరీ డి. రాజా మండిపడ్డారు. మమతకు బాధ్యతలు అప్పగించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. "మమత చెప్పినట్లు ఆమె పార్టీ నడుస్తుంది. అదే విధంగా మేము కూడా మా పార్టీ నిర్ణయాలనే పాటిస్తాం" అంటూ మనసులో మాట బయటపెట్టిం ది.ఈ పరిణామాలపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ కూడా స్పందించారు. "ఇండియా కూటమిలో టీఎంసీ అధినేత్రి ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నాం. ఆ స్థానంలో ఆమె కానీ, అరవింద్ కేజ్రీవాల్, శివసేన ఎవరున్న మేమంతా కలిసే ఉంటాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు త్వరలో కోల్‌కతా వెళతాం" అని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఆర్థిక సంక్షోభం రాబోతుందంటూ కేంద్రమంత్రి హెచ్చరిక

కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజావ్యతిరేక పాలన అని, దీనిని నిరసిస్తూ 6 అబద్ధాలు, 66 మోసాలు పేరుతో బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో హామీలు అమలు చేసే పరిస్థితి కూడా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, మహిళలకు తులం బంగారం, నిరుద్యోగ భృతి తదితర ఏ నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థికస్థితి ఉందన్నారు.

## దిల్లీలో వరుస నేరాలపై కేజ్రీవాల్ విమర్శలు

ఇప్పటి వరకు దిల్లీలో జరుగుతున్న హత్య కేసు నిందితులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నప్పటికీ..దాని వెనక ఉన్న సూత్రధారులను మాత్రం పట్టుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. గతకొద్ది రోజులుగా దిల్లీలోని వ్యాపారస్థులకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని..దీని వల్ల వారు దేశ రాజధానిని వదిలి, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నారని అన్నారు. దిల్లీలో వ్యాపారులకు, మహిళలకు, ప్రజలకు భద్రత కల్పించడంతో పోలీసు వ్యవస్థ కూడా విఫలమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇక్కడి ఓటర్లు పాఠశాలలు, ఆసుపత్రులను చక్కదిద్దే బాధ్యతను మాకు (ఆప్ ప్రభుత్వం) అప్పగించారు. భాజపాకు వారు ఇచ్చిన ఏకైక బాధ్యత శాంతి భద్రతల పరిరక్షణ మాత్రమే..వీటిని కూడా కేంద్ర ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతోంది" అని కేజ్రీవాల్ అసహనం వ్యక్తం చేశారు.శనివారం ఉదయం..ఈశాన్య దిల్లీలోని షహదారాలో శనివారం ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ (52) అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకితో కాల్చి చంపారు. మరో ఘటనలో దక్షిణ దిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురై ప్రాణాలు కోల్పోయాడు. మరోవైపు ఓ కుమారుడు తన తల్లిని దారణంగా హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది.

## ప్రజాపాలన విజయోత్సవాలు.. కేసీఆర్‌కి ఆహ్వానం

తెలంగాణ తల్లి విగ్రహం రూపంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో చర్చ జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రభుత్వం తరఫున ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్లు చెప్పారు. సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు వస్తారా? లేదా? అనేది ఇక ఆయన ఇష్టమని వ్యాఖ్యానించారు. అది ఆయనే నిర్ణయించుకుంటారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరఫున ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానించేందుకు పొన్నం ప్రభాకర్ వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రిని ఎర్రవల్లిలోని ఆయన ఫాంహౌస్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందించిన అనంతరం పొన్నం మీడియాతో పైవిధంగా మాట్లాడారు.కేసీఆర్‌ను కలిసిన సమయంలో ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు. అంతకుముందు, రాజ్ భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథి గృహంలో కిషన్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు.

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు:

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.భవిష్యత్తులో అవి మధ్య,భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు.గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## గాడి తప్పిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం..

500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. ఈ విషయాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటోందన్నారు.గాడి తప్పిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలను పెంచామన్నారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయ లబ్ధి కోసం విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. వరికి క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వరంగల్ జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంచుతామని చెప్పారు.బీఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదన్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గంలో 3,500 ఇళ్లు కేటాయిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

# లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా పోరాటం చేస్తాం

ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలని, ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఇలా చేయడం తగదని విమర్శించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీతో టెలిఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.లగచర్ల బాధితులు చేసిన పోరాటానికి తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు.గిరిజన భూములను వదిలి, రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరణ చేసి పరిశ్రమల కోసం ఉపయోగించాలన్న కేటీఆర్, గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరపున, భారత రాష్ట్ర సమితి న్యాయపోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.